# మన బలగం

సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

01-04-2025 మంగళవారం పేజీలు 4 www.manabalagam.com


# ఆక్రమణలపై విచారణ జరిపించాలి: సిపిఐ



కరీంనగర్, మార్చి 31 (మన బలగం): కరీంనగర్ నగరంలోని శ్రీపురం కాలనీ మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 100లో భూ ఆక్రమణలు జరిగాయని, రెండు రోజులుగా టెంట్లు వేసుకుని నిరసన తెలుపుతున్నా పట్టించుకునే నాథుడు లేకపోవడం పట్ల సిపిఐ నగర సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 70 సంవత్సరాలకుపైగా గడప పర్వతాలు పేరిట ఉన్నటువంటి 61 గుంటల స్థలాన్ని రేనే హాస్పిటల్ డాక్టర్ బంగారు స్వామికబ్జా చేయడం విచారకరమన్నారు. సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు బాధితుల శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లిరాజు మాట్లాడుతూ కోట్ల రూపాయల విలువ చేసేనటువంటి భూమిని అప్పనంగా లాక్కోవాలని డాక్టర్ బంగారు స్వామి, కొందరు అధికార పార్టీకి చెందిన ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న రాజకీయ నాయకుల అండతో కబ్జా చేయాలని చూడడం సిగ్గుచేటు అన్నారు. 1954లో గడప పర్వతాలు పేరిట ఉన్నటువంటి ఈ భూమి 1995 సంవత్సరంలో రెవెన్యూ మోటివేషన్ పర్వతాలు ఏకైక కూతురు లింగంపల్లి పోచమ్మ పేరుమీద అయిందని, 2021 సంవత్సరంలో పోచమ్మ చనిపోగా దీనిపై కబ్జాదారుల కన్ను పడిందని, లింగంపల్లి పోచమ్మ పేరు మీద ఉన్నటువంటి స్థలాన్ని వేరే యొక్క బెజ్జంకి కొండయ్య అనే వ్యక్తి చేత కొందరు తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి కబ్జా చేయాలని చూస్తున్నారని ఇది చాలా దుర్మార్గమైన చర్య అని వారు విమర్శించారు. కోర్టు నుండి 1993లో భూమితో ఎలాంటి సంబంధం లేని బెజ్జంకి కొండయ్య 847 గజాలకు డిగ్రీ తీసుకువచ్చి మళ్లీ దానిని బంగారు స్వామి కుటుంబ సభ్యులకు నలుగురికి ఒక్కొక్కరి పేరు మీద 847 గజాలుగా మొత్తం 3288 గజాలు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి ఆక్రమించినారని దీనిపై వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి ఈ సర్వే నంబర్ లో ఉన్న మొత్తం భూమిని కొలతలు వేసి అసలైన పట్టాదారులకు భూమిని ఇవ్వాలని కబ్జాలు చేస్తున్న వారు ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని, అధికార పార్టీ నాయకులపై వారి అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజులు హెచ్చరించారు.



# ఘనంగా ఈద్-ఉల్-ఫిత్తర్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 31 (మన బలగం): ఘనంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో ఈద్-ఉల్-ఫిత్తర్ స్థానిక ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ 30 రోజులు ఉపవాసం ఉండి ప్రతిరోజు 5 సార్లు నమాజ్ చేస్తే కలిగే పుణ్యంను వివరిస్తూ ఇతరులతో కలిసి మెలిసి ఐక్యమత్యంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం సోదరుల తో పాటు స్థానిక ఎస్సై ఎల్లా గౌడ్ పాల్గొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు.




# రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలి

**ఈ నెల 14వరకు గడువు**

**అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 31 (మన బలగం): జిల్లాలోని అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన మరియు పార్సి)లకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. అర్హత మరియు ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఓబీఎంఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్ "http://tgobmmsnew.cgg.gov.in" ద్వారా దరఖాస్తు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థులు, పూరించిన దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, హార్డ్ కాపీ, అవసరమైన పత్రాలను జత పరిచి మండల ప్రజాపాలన సేవా కేంద్రం (గ్రామీణ ప్రాంతాలలో ఎంపీడీవో కార్యాలయం) లేదా మున్సిపల్ కమిషనర్ (పట్టణ ప్రాంతాలు)లో సమర్పించాలని స్పష్టం చేశారు.

**అవసరమైన పత్రాలు ఇవే..**

**ఆధార్ కార్డు, రేషన్ కార్డు**

**ఆదాయ ధృవీకరణ పత్రం**

**కుల ధృవీకరణ పత్రం (తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేయబడినది).**

**శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు)**

**పట్టాదార్ పాస్‌బుక్ (వ్యవసాయ పథకాలకు)**

**సదరం సర్టిఫికెట్ (పీడబ్ల్యూడీల కోసం)**

**పాస్‌పోర్ట్ సైజు ఫొటో**

**దుర్బల (బలహీన) సమూహ ధృవీకరణ పత్రం (మండల స్థాయి కమిటీ ధృవీకరించబడినది)**

**రేషన్ కార్డు వివరాలను దరఖాస్తు ఫారంలో ఇవ్వాలి మరియు రేషన్ కార్డు అందుబాటులో లేని సందర్భాలలో మాత్రమే, అభ్యర్థులు 'మీ-సేవ' జారీ చేసిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలి.**

**వయోపరిమితి:**

**వ్యవసాయేతర పథకాలకు 21 - 55 ఏళ్లు (2024 సంవత్సరం జూలై 1 నాటికి)**

**వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు 21 - 60 సంవత్సరాలు (2024 సంవత్సరం జూలై 1 నాటికి)**

**నిధుల కేటాయింపు, యూనిట్ ధర, సబ్సిడీ,బ్యాంకు లోన్**

**ఎకనామిక్ సపోర్ట్ స్కీములు**

**1) యూనిట్ ధర రూ.50,000/- వరకు 100%**

**2) యూనిట్ ధర రూ..50,001 నుండి రూ.1,00,000/- వరకు 90%, రాయితీ 10%**

**3) యూనిట్ ధర రూ.1,00,001 నుండి రూ.2,00,000/- వరకు 80% రాయితీ 20%**

**4) యూనిట్ ధర రూ.2,00,001 నుండి రూ.4,00,000/- వరకు 70% రాయితీ 30%**

**5) దుర్బల (బలహీన) సమూహం (రూ.1,00,000/- వరకు) 100%**

**6) చిన్న నీటిపారుదల 100%**

**మిగతా వివరాలకు జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.**

**ఆదాయ పరిమితి**

**గ్రామీణ ప్రాంతాలు: సంవత్సరానికి రూ.1,50,000**

**పట్టణ ప్రాంతాలు: సంవత్సరానికి రూ.2,00,000/- (మునిసిపాలిటీలు, నగర పంచాయతీలు)**

## చికిత్స పొందుతూ యువకుడి మృతి



ముధోల్, మార్చి 31 (మన బలగం) : మండల కేంద్రమైన ముధోల్‌లోని ధన్‌గర్ గల్లీకి చెందిన ఉరేకర్ పోతన్న(27) అనే యువకుడు నిజామాబాద్ దవాఖానలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. మృతుడు రెండు రోజుల క్రితం ముధోల్‌లోని ఓ విద్యుత్ స్తంభాన్ని ద్విచక్ర వాహనంతో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన పోతన్నను కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం భైంసా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న పోతన్న సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య కుమారుడు, కూతురు ఉన్నారు.



## వరి పంటకు మెడ విరుపు రోగం

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 31 (మన బలగం): రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో రైతులు భూమిని వరి పంట వేసి సాగు చేసుకున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతి కందినట్లే అంది మెడ విరుపు రోగంతో నష్టపోవడం జరిగింది. నీరు లేక చుక్క.. చుక్క నీటితో తడిపి పండించిన పంట చేతికందకుండా నష్టపోయిన రైతులు.. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని కోరారు.



## గుండు మల్లన్న స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

గొల్లపల్లి, మార్చి 31 (మన బలగం): ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామంలోనీ శ్రీ స్వయంభూ గుండు మల్లన్న స్వామి వారి దేవాలయాన్ని సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు విప్ లక్ష్మణ్ కుమార్‌ను శాలువాతో సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం తిర్మలాపూర్ పాడి రైతు పరస్పర సహాయ సహకార సంఘ నూతన భవనాన్ని మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో విప్ లక్ష్మణ్





ధర్మపురి, మార్చి 31 (మన బలగం): పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం ధర్మపురి పట్టణంలోని స్థానిక ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద గల వక్ఫ్ బోర్డు స్థలంలో ఏర్పాటు చేసిన ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ధర్మపురికి చెందిన ముజ్జు కంటి వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ సందర్భగా మైనార్టీ సోదరులలు వక్స్ బోర్డ్ స్థలం గురించి నా దృష్టికి తీసుకురావడం జరిగింది,ఇట్టి విషయాన్ని వక్స్ బోర్డ్ చైర్మెన్ గారి దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరానికి కృషి చేస్తామని,అదే విధంగా అర్హులైన ప్రతి పేదవారికి యువ వికాసం కింద రుణాలు అందిస్తామని తెలిపారు.

### ముధోల్‌లో ..

ముధోల్, మార్చి 31 (మన బలగం): రంజాన్ పర్వదినాన్ని మండల కేంద్రమైన ముధోల్‌తో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్దకు అధికసంఖ్యలో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మత పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్, సిబ్బంది తాగునీటి వసతి కల్పించడంతో పాటు గ్రామ పరిసరాలను శుభ్రవం చేశారు. ఈద్గా వద్ద ముధోల్ సిఐ మల్లేష్, ఎస్సై సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

### బుగ్గారం మండలంలో..

బుగ్గారం, మార్చి 31 (మన బలగం): మండలంలో ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకున్నారు రంజాన్ సందర్భంగా బుగ్గారం ఏశ్వంతరావుపేట, వెలుగొండ, గోపులాపూర్ గ్రామాలలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మద్దునుర్, శేఖల్ల, సిరికొండ గ్రామాల్లో ముస్లిం సోదరులు పండుగను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి సిబ్బందితో పూర్తిస్థాయి బందోబస్తు నిర్వహించారు. అనంతరం ఎస్సై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ అబ్దుల్ రహమాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సమీర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రహమాన్, శేఖల్ల గ్రామ మాజీ ఉప సర్పంచ్ అప్సర్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## యువ వికాస్ పథకం అమలు చేయాలి



### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ సందీప్ కుమార్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 31 (మన బలగం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువ వికాసం పథకంపై రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ హాజరయ్యారు. అర్హులందరికీ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ఈడబ్ల్యూఎస్ వర్గాల్లోని అర్హులందరికీ పథకాన్ని అందజేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అన్ని మండల పరిషత్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను అందుబాటులో ఉంచాలని అప్లికేషన్లు స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్డీఎం మల్లికార్జున్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ నూతన కార్యవర్గం



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 31 (మన బలగం): రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ సీతారామాంజనేయ ఆలయ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా గరిపల్లి దేవరాజు, ఉపాధ్యక్షుడిగా భూత చిన్న శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సామల హమ్మయ్య, ప్రచార కార్యదర్శిగా వీటూరి సతీష్, కోశాధికారిగా నేరల్ల కృష్ణ హరిలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పెద్దలతో కలిసి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 6వ తేదీన జరిగే శ్రీరామనవమి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గడ్డం దేవయ్య, మాడుగుల మల్లేశం, దర్శనాల లింబాద్రి, భూత శ్రీనివాస్, బోయినీ రవి, మాడుగుల లక్ష్మీరాజం, నీలం రాజేష్ బాబు, నూతన కమిటీ సభ్యులు గుగులోతు తిరుపతి, జక్కుల నరేష్, తౌటు అజయ్, గుమ్మడి రాజేశం, దేశరాజు కుమార్, మద్దివేని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.